# వాడపల్లి దేవస్థానం తూర్పు ద్వారం వెడల్పు పనులు ప్రారంభం

- భక్తుల సుఖవంతమైన దర్శనమే ప్రదానం - 2 లక్షల మంది భక్తులు వచ్చిన స్వామి దర్శనం సులభతరం.... డిప్యూటీ కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రధరరావు

**ఆత్రేయపురం, ఆగష్టు 24 , ( ప్రభాతవార్త ) :** ఏడువారాల వెంకన్న గా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి వచ్చే భక్తులకు శనివారం వచ్చిందంటే స్వామివారి దర్శనం కావాలంటే సుమారు ఐదు నుండి అరుగంటలు సమయం పట్టేది. రెండు తెలుగు రాష్ట్రాలనుండి శనివారం నోము ఆచరించేభక్తుల సంఖ్య అధికామవడం దాంతో స్వామి దర్శనం కష్టం గా మారింది. దీంతో డిప్యూటీ కమీషనర్, ఈఓ,నల్లం సూర్య చక్రదరరావు గత ఆరు నెలలుగా రాత్రనక పగలనక అలుపెరగని పోరాటంటో ద్వారా బంధాలు వెడల్పు కు శ్రీకారం చుట్టారు. ముందుగా ఉత్తర, దక్షిణ ద్వారాలు వెడల్పు పనులు చేసి నాలుగు ప్రత్యేక క్యూ లైన్ లు ఏర్పాటు చేయడంతో శనివారం వచ్చిన భక్తులు అరగంట లోపే దర్శనం అవడం తో భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో ఉచిత దర్శనం



భక్తులకు వచ్చే శనివారంకల్లా తూర్పు ద్వారం వెడల్పు పనులకు ఆదివారం డిప్యూటీ కమీషనర్, ఈఓ నల్లం సూర్య చక్రదరరావు శ్రీకారం చుట్టారు. అయన దగ్గరుండి వచ్చే శనివారం కల్లా పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం వచ్చిందంటే భక్తులు దర్శనం కోసం ఎక్కువ సమయం పట్టేది. ఇప్పుడు భక్తులు స్వామి దర్శనం అరగంట లోపే అయ్యేలా అన్నీ చర్యలు చేపట్టాం. గతంలో శనివారం 79వేలనుండి 90వేలవరకు భక్తులు రావడంతో సమయం ఐదు, ఆరు గంటలు సమయం పడడంటో భక్తులు చాలా ఇబ్బందులకు గురైయ్యావారని భక్తులకు సుఖవంతమై దర్శనం తో పాటు తక్కువ సమయం లో స్వామి దర్శనం ఇవ్వాలనే సంకల్పం తో ద్వారబంధాలు వెడల్పు చేయడం జరుగురుందని ఇప్పటికే ఉత్తర, దక్షిణ ద్వారాలు వెడల్పు చేసి 4క్యూ లైన్ లు శనివారం ఇవ్వడంతో సుమారు 70వేల మంది సుఖవంతమైన దర్శనం తో సంతృప్తి వ్యక్తం చేసారని అన్నారు. ఇక శనివారం వచ్చే భక్తులకు స్వామి దర్శనం మరింత సులభతరం అని శనివారం ఒక్కరోజు రెండు లక్షలవరకు భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వామి దర్శనం పొందేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

## మట్టి గణ నాధుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



**ఆత్రేయపురం, ఆగష్టు 24 , ( ప్రభాతవార్త ) :** మట్టి వినాయకుని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ర్యాలి నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి అన్నపూర్ణ డే కేర్ హెూమ్ వద్ద కె.ఎస్ . ఆర్. టెంట్ హౌస్ అధినేత వెలగల కాశిరెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. ముందుగా చిన్నారులకు మట్టి గణనాధుని ఎలా తయారు చేసుకోవాలో మూర్తి ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు. అనంతరం గ్రామంలో మట్టి గణనాధుని ప్రతిమలు చేత పూని విద్యార్థులు పర్యావరణం కాపాడదాం అనేనినాదంతో ర్యాలీగా వెళ్లి ఇంటింటికి మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలగల కాశిరెడ్డి, సత్తి తులసి వెంకట రెడ్డి, గుర్రాల నాగు, నారాయణ రెడ్డి, డాక్టర్ మోహిత్ సీత, తేజశ్రీ, శ్యామ్ మాస్టారు, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దాం. పంచాయతీ రాజ్ డిఈఈ రాంబాబు


**కోనసీమ ఆహార నిధి ఆధ్వర్యంలో మట్టి గణపయ్యలు పంపిణీ**

**అంబాజీపేట, ఆగష్టు 24 , ( ప్రభాతవార్త ) :** గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మట్టి గణపతి ప్రతిమలను పూజించి నీటి కాలుష్యాన్ని నివారించి, పర్యావరణాన్ని కాపాడుదామని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పిఆర్ డిఈఈ) అన్యం రాంబాబు అన్నారు. మండలంలోని ఇరుసుమండలో కోనసీమ ఆహారనిధి వ్యవస్థాపక అధ్యక్షుడు వీరంశెట్టి సతీష్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను డిఈఈ రాంబాబు చేతుల మీదుగా స్థానిక భక్తులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కోనసీమ ఆహార నిధి ఆధ్వర్యంలో గత ఎనిమిదేళ్లుగా మట్టి గణపయ్య ప్రతిమలను భక్తులకు



పంపిణీ చేస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, అంబాజీపేట సొసైటీ ఛైర్మన్ అరిగెల నూరిబాబు, డి.వి.వి.సత్యనారాయణ, అక్కిశెట్టి సత్యనారాయణ (పెద్ద), ఆహారనిధి ప్రతినిధులు బండారు సురేష్, పోలిశెట్టి పవన్ మహేష్, వేదుల్లపల్లి అయ్యప్ప స్వామి, రంకిరెడ్డి శ్రీనివాస్, రోళ్ల హనుమంతురావు పాల్గొన్నారు.

## వాడపల్లి' వెంకన్న'కు భక్తులు అష్టోత్తరపూజలు



- వకుళ మాత అన్నదాన భవనానికి రూ, 1లక్ష విరాళం
- స్వామివారి ఒక్కరోజు ఆదాయం. రూ, 9.26 లక్షలు

**ఆత్రేయపురం, ఆగష్టు 24 , ( ప్రభాతవార్త ) :** ప్రముఖ పుణ్యక్షేత్రం గా శోభిల్లుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం ఆదివారం వివిధ వేలాది మంది భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. దీంతో స్వామివారికి వివిధ సేవలద్వారా రూ 9,26,835లు ఆదాయం సమాకూరినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం మేలుకొలుపు ఐశ్వర్య లక్ష్మి హెూమం గోపూజ అష్టోత్తర శతనామావళి నిత్య కళ్యాణం బాలభోగం నివేదన పవళింపు సేవ తదితర కార్యక్రమాలు అర్చకులు వేదమంత్రాలతో కమనీయంగా నిర్వహించారు అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న వకుళమాత అన్నదాన భవనం నిర్మాణానికి ఏలూరు చెందిన ఇరగవరపు ఈ.వి ఎం. ఆర్.టి, రాజు వెంకట సుష్మ దంపతులు వారి కుటుంబ సభ్యులు రూ. 1,10,116 . గుంటూరు జిల్లా,తాడేపల్లికి చెందిన దేగల రాంబాబు కోమల దంపతులు వారి కుటుంబ సభ్యులు రూ. 50,116 లు . విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ . కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు అర్చకులు, జూనియర్ అసిస్టెంట్ వై. శ్రీనివాస్, నందిశ్వరుడు, అన్నవరం ప్రసాద్,వాడపల్లి గ్రామ ఉప సర్పంచ్ పోచిరాజు బాబురావు లు శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదాలు అందజేశారు.



## సత్రం ఛైర్మన్ ను సత్కరించిన రిటైర్డ్ హై కోర్టు న్యాయమూర్తి



**కోనసీమ బ్యూరో (అమలాపురం), ఆగష్టు 24 , ( ప్రభాతవార్త ) :** తెలంగాణ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ ఛైర్మన్, రిటైర్డ్ నాయిమూర్తి బులుసు శివశంకర్ ఆయన స్వగృహములో అమలాపురం మంత్రిప్రగడ వారి సత్రం ఛైర్మన్ గా నియమితులైన గొర్తి పవన్ ను సన్మానించారు ఈ సందర్భంగా జస్టిస్ బులుసు శివ శంకర్ మాట్లాడుతూ సత్రం ఛైర్మన్ గా బ్రాహ్మణులలో నిస్వార్ధ సేవతత్పరుడు అయిన గొర్తి పవన్ నియమితులు అవ్వడం ఆనందంగా ఉందన్నారు. సత్రం అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తూరి శ్రీను, ఆకెళ్ల నారాయణమూర్తి, కళా వెంకట్రావు, జిల్లెల్ల గోపాల్, గొర్తి దుర్గి, ఏలేశ్వరపు రాధాకృష్ణ, మట్టిపల్లి నగేష్, దొంతరాజు నాగు, భమిడిపాటి శ్రీరామ్, కొత్తూరి వంశీ తదితర బ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**శంఖవరం, ఆగష్టు 24 , ( ప్రభాతవార్త ) :** జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు దీనికి సంబంధించి అన్నవరం పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం తాటిపర్తి నుండి పాట్నా బొగ్గులోడితో వెళ్తున్న లారీ క్లీనర్ కత్తిపూడి లో జాతీయ రహదారిపై కాకినాడ బ్రిడ్జి వద్ద రోడ్డు దాటుతుండగా రాజమండ్రి వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో, రోడ్డు అవతల సైడు నుండి రెండోవైపుకు తూలి పడిపోవడంతో వైజాగ్ వైపు వెళ్తున్న వాల్వో బస్సు ఢీకొనడంతో క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడు ప్రకాశం జిల్లా మార్కాపురం గ్రామానికి చెందిన మోతే సూరిబాబు(40) గా గుర్తించారు. అన్నవరం ఎస్సై ప్రసాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రి తరలించారు.

**డీఎస్సీ ఫలితాలలో ఆదిత్య విద్యార్థికి రాష్ట్రస్థాయి 3వ ర్యాంక్ - ఎస్జీటీ విభాగంలో 3 వ ర్యాంక్ సాధించిన సూర్యలక్ష్మిని ప్రశంసించిన చైర్మన్ శేషారెడ్డి**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 24 , ( ప్రభాతవార్త ) :** ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ 2025 పరీక్షా ఫలితాలలో కాకినాడ ఆదిత్య విద్యార్థిని వి సూర్యలక్ష్మి ఎస్ జి టి విభాగంలో 94.56 మార్కులతో రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం,జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించినట్లు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణా సంస్థ డైరెక్టర్ డి.ఎన్ గణేష్ సూర్యలక్ష్మి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన సూర్యలక్ష్మిని ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ నల్లమిల్లి దీపక్ రెడ్డి అభినందనలు తెలిపి ఇంతటి విజయానికి కారకులైన అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని ప్రశంసించారు.

## దిండి- చించినాడ వంతెనపై మరో రెండు రోజులు రాకపోకలు నిలుపుదల

**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**

**కోనసీమ బ్యూరో , ఆగష్టు 24 , ( ప్రభాతవార్త ) :** దిండి- చించినాడ వంతెన 216 జాతీయ రహదారి మరమ్మత్తు పనులు నిర్దేశిత గడువులో పూర్తికాని దృష్ట్యా మరో రెండు రోజులపాటు వంతెన పై పూర్తిగా రాకపోకలను నిలుపుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు చించినాడ వంతెన వద్ద మరమ్మతు పనులు బేరింగ్ రీప్లేస్‌మెంట్ పనుల కోసం ట్రాఫిక్ బ్లాక్ నియంత్రణ కొరకు ఈనెల 25, 26 వ తేదీలలో వరుసగా రెండు రోజులు ఉదయం 10 గంటలనుండి రాత్రి 10 గంటల వరకు పూర్తిగా రాకపోకలు నిలుపుదల సమయం పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కావున దిండి చించినాడ 216 జాతీయ రహదారి వెంబడి పర్య టించే వాహనదారులు ఈ విషయాన్ని గమనించి పూర్తిగా సహకరిస్తూ ఈ రెండు రోజులపాటు ఈ వం తెన పై రాకపోకలు పూర్తిగా నిషేధించినందున ప్రత్యా మ్నాయమార్గాల ద్వారా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## నేడు నిడదవోలులో డిజిటల్ రేషన్ కార్డులు మంత్రిచేతుల మీదుగా పంపిణీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 24 , ( ప్రభాతవార్త ) :** తూర్పు గోదావరి జిల్లాలో డిజిటల్ రేషన్ కార్డులు అందజేసే కార్యక్రమంలో రాష్ట్ర పర్యటన, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సోమవారం నిడదవోలు లో జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొంటున్నారనీ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ఆదివారం ఒక ప్రకటన లో తెలియ చేశారు. ప్రతి మండలంలో స్థానిక ప్రతినిధుల సమక్షంలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. డిజిటల్ రేషన్ కార్డులు అందజేసే కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కుటుంబాలకు ప్రజా సంక్షేమం మరింతగా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఉదయం నిడదవోలు రైస్ మిల్లు అసోసియేషన్ హాల్లో డిజిటల్ రేషన్ కార్డులు అందజేసే కార్యక్రమం ప్రారంభమవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న స్థానిక శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 5,57,710 డిజిటల్ రేషన్ కార్డులు అందించనున్నట్లు తెలిపారు. మండలాల వారీగా డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ వివరాలు రాజమహేంద్రవరం అర్బన్ 82,322, కోవ్వూరు 32,999, రాజమహేంద్రవరం రూరల్ 50,175, చాగల్లు 20,910, కడియం 28,666, తాళ్లపూడి 16,667 ,రాజానగరం 36,131 , గోపాలపురం 20,790, సీతానగరం 23,805 , నల్లజెర్ల 27,289 , కోరుకొండ 25,165 , దేవరపల్లె 25,165 , గోకవరం 22,400 , నిడదవోలు 34,192 , అనపర్తి 22,285 , ఉండ్రాజవరం 23,872 , రంగంపేట 19,606 , పెరవలి 22,962 , బిక్కవోలు 22,309 పంపిణీ కి నూరు శాతం డిజిటల్ రేషన్ కార్డులు సిద్ధం చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు తెలిపారు.



- జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు

## బీజేపీ రాష్ట్ర సారథి పీవీఎన్ మాధవ్ జిల్లా పర్యటన విజయవంతం చేయాలి

**: జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు**



**కాకినాడ రూరల్, ఆగష్టు 24 , ( ప్రభాతవార్త ) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కాకినాడ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు పిలుపు ఇచ్చారు. మంగళవారం మాధవ్ రాక సందర్భంగా ఘన స్వాగతం పలికేందుకు కాకినాడ జిల్లా కేంద్రం కాషాయ జెండాల రెపరెపలతో నగరం అంతా అంగరంగ వైభవంగా జిల్లా నాయకులు ముస్తాబు చేస్తున్నారు. జిల్లా అధ్యక్షుడు బిక్కిన పిలుపుమేరకు పార్టీ శ్రేణులు మాధవ్ పర్యటనను విజయవంతం చేసేందుకు బిజెపి కార్యకర్తలు సమాయత్తమయ్యారు.: జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆగష్టు 26వ తేదీ ఉదయం ఏడున్నర గంటలకు స్థానిక నాగమల్లితోట జంక్షన్‌లోని వినాయక కేఫ్‌పక్కన గల ఉగ్గు రెస్టారెంట్ వద్ద ఛాయ్ పే కార్యక్రమంలో పాల్గొని అనంతరం జగన్నాథపురం ఘాటీ సెంటర్లో మల్లాడి సత్యలింగనాయకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద నుంచి కల్పన సెంటర్ వద్ద గల సూర్యకళామందిరానికి ర్యాలీగా చేరుకుని భోజనం అనంతరం పాత్రికేయ సమావేశంలో పాల్గొంటారని,సాయంత్రం 5.30 గంటలకు కొత్తూరు కిరణ్ కంటి ఆసుపత్రి అధినేత పద్మశ్రీ సంకురాత్రి చంద్రశేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలవనున్నారని కాకినాడ జిల్లా మీడియా కోఆర్డినేటర్ తుమ్మలపల్లి నారాయణరావు(నాని) మీడియాకు తెలిపారు.

## అవార్డు గ్రహీతలను సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కోనసీమ బ్యూరో (అమలాపురం), ఆగష్టు 24 , ( ప్రభాతవార్త ) :** అమలాపురం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టణ సీఐ వీరబాబు కు ఆగస్టు 15 న రాష్ట్ర ప్రభుత్వం చే ఉత్తమ సేవ పథకం వచ్చిన సందర్భంగా సన్మానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చే పంచాంగ రత్న అవార్డు అందుకున్న ఉప)ద)ష్ట నాగ ఆదిత్య ని సన్మానం చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు ఏలేశ్వరపు రాధాకృష్ణ, పట్టణ కార్యదర్శి ముల్లేటి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుగ్గు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎంఆర్ ట్రస్ట్ ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం

**ప్రత్తిపాడు , ఆగష్టు 24 , ( ప్రభాతవార్త ) :** వైసీపీ శ్రేణులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా నిలుస్తానని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు. మండలంలోని ధర్మవరం గ్రామం వైసిపి సీనియర్ కార్యకర్త, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ యాళ్ల ఏసు తల్లి సుభద్ర ఇటీవల అనారోగ్యమునకు గురై ప్రత్తిపాడు దేవర్స్ హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా, ఆదివారం వారిని పరామర్శించిన మురళి రాజు ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ఎంఎంఆర్ ట్రస్ట్ ద్వారా రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం మెరుగైన



వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ సందర్భంగా మురళి రాజు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం లో వైసిపి కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా నిలుస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 24 , ( ప్రభాతవార్త ) :** నిడదవోలు నియోజకవర్గం, పెరవలి మండలంలోని పలు గ్రామాల జనసేన నాయకులతో మంత్రి కందుల దుర్గేష్ రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. జనసేన సమస్యలు పరిష్కరించే పార్టీ అని తెలిపారు. ఈ సందర్భంగా స్వయంగా మంత్రి దుర్గేష్ తాను వెంట తెచ్చుకున్న పుస్తకంలో ప్రతి సమస్యను రాసుకొన్నారు. జనసేన పార్టీ ప్రతి ఒక్కరి క్షేమం గురించి ఆలోచిస్తుందని, ఎవరికి ఏ సమస్య ఉన్నా పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు.

## బిజెపిలోకి ఆహ్వానం కార్యకర్తల అభిప్రాయం మేరకు నిర్ణయం - పాటంశెట్టి సూర్యచంద్ర

**గండేపల్లి , ఆగష్టు 24 , ( ప్రభాతవార్త ) :** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజాసేవ చేయుటకు భారతీయ జనతా పార్టీలోకి చేరాలని బిజెపి అధినాయకత్వం సూచనల మేరకు కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు బూరుగుపూడిలో మా స్వగృహంనకు విచ్చేసి పార్టీలోకి చేరాలని ఆహ్వానించారని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. కష్ట కాలంలో నా వెన్నంటి నాకు తోడుగా ఉన్న అభిమానులు అందరితో సమావేశం ఏర్పాటు చేసుకొని అందరితో చర్చించి త్వరలో నిర్ణయం తెలియ చేస్తామని సూర్యచంద్ర బిజెపి నాయకులకు తెలిపారు. ఎంతో అభిమానంగా ఇంటికి వచ్చి బిజెపిలో చేరాలని ఆహ్వానించిన నాయకులందరికీ పాటంశెట్టి సూర్యచంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps